# ఆంధ్రప్రదేశ్
# సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం

సమాచార పత్రిక - 8

మే - 2012

- సంపాదకీయం - పథక ముఖ్యాంశాలు
- నీటి వినియోగదారుల సంఘాల స్వయం సమీక్ష విశ్లేషణ
- ప్రాజెక్టు ప్రధానాంశాలు
- డబ్ల్యు.యు.ఎ. కార్పస్ కొరకు ఎకరాకు ఒక వరి ధాన్యపు బస్తా చొప్పున రైతుల సహాయం
- ప్రత్యక్ష అధ్యాయనం - ఎ.పి.సి.బి.టి.యం.పి. - ఉన్నత అధికారుల సందర్శన
- పి.జి.యమ్ - రైతుల ప్రయత్నాలు
- ట్రైబల్ కమిటి వ్యవసాయ పనిముట్ల కొనుగోలు
- మిరప సాగులో మెరుగైన వ్యవసాయ పద్ధతులు
- చేపల పెంపకంలో ఆదాయం పెరుగుదలతో - డబ్ల్యు.యు.ఎ. కార్పస్ పెరుగుదల
- నీటి పన్ను అంచనా, నిర్ధారణ మరియు వసూళ్ళపై శిక్షణా కార్యక్రమం
- కేరళలోని ఉద్యానవన ఉత్పత్తుల మార్కెటింగ్‌పై మెదక్ రైతుల అధ్యయనం






రాష్ట్ర పథక సంచాలకులు

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం

నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం చివరి సంవత్సరం (ఐదవసంవత్సరం) అమలవుతున్నది. ఎంపిక అయిన అన్ని పథకములు ప్రారంభించబడి ప్రాజెక్టు అంతానికి పూర్తిచేయ బడతాయి. నిర్దేశించిన ఆయకట్టును చేరుకోవడానికి ఎంపికచేసిన కొన్ని చెరువులలో, మిగులు నిధులను వినియోగించి అదనపు పనులను చేపట్టడానికి అవకాశం ఉన్నది.

అన్ని పనులు పూర్తిచేసి, చెరువు మరమత్తులు మరియు నిర్వహణ చేపట్టడానికిగాను నీటివినియోగదారుల సంఘానికి బాధ్యతలు అప్పగించడం కొరకు ప్రాజెక్టు కాలమును పొడిగించడం కొరకు చర్చలు జరుగుతున్నాయి.

నీటి వినియోగదారుల సంఘం ఆర్థిక సుస్థిరత సాధించటానికి భవిష్య నిధి (కార్పస్) అభివృద్ధి చేసుకోవటం ప్రాథమిక అవసరం. నీటిసంఘాల సుస్థిర పర్యవేక్షణ కొరకు నోడల్ సహాయ సంస్థలను నియమించటం ద్వారా ఆశాజనక ఫలితాలను చూపించగల్గు తున్నాయి. మార్చి 2012 నాటికి నీటి వినియోగదారుల సంఘాలు 8.56 కోట్ల కార్పస్ నిధిని సమకూర్చుకోగలిగాయి. ఇంకా ఎక్కువ మొత్తంలో కార్పస్ నిధి సమకూర్చగల్గే అవకాశంవుంది.

కార్పస్ అభివృద్ధిలో చెప్పుకోదగ్గ కొన్ని నీటిసంఘాల గురించి క్రింద వివరించటం జరిగింది. ఉదాహరణకు : చంద్రాయనపల్లి నీటిసంఘం నిజామాబాద్‌జిల్లా సభ్యులు కార్పస్ నిధి క్రింద ప్రతి రైతునుండి ఒక ఎకరానికి ఒక బస్తా వరి ధాన్యమును చందా రూపంలో వసూలు చేయడం జరిగింది మరియు దానిని వివిధ అంశాల గురించి ఖర్చుచేయాలని నిర్ణయించి నారు. పింజరమడుగు, ఖమ్మంజిల్లా మత్స్యకారుల సహకారసంఘం వారు వారికి వచ్చిన లాభంలో కొంత మొత్తాన్ని నీటి వినియోగదారుల సంఘానికి చెల్లించటం జరిగింది.

# పథకం ముఖ్యాంశాలు

- ప్రాజెక్టు క్రింద 2157 చెరువులు 2.55 లక్షల హెక్టార్ల ఆయకట్టును గుర్తించబడినది.
- 20 జిల్లాలలో 59 నోడల్ సహాయసంస్థలను నీటివినియోగదారుల సంఘాల సుస్థిర పర్యవేక్షణ కోసం నియమించటం జరిగింది. నోడల్ సహాయసంస్థలు నీటివినియోగదారుల సంఘాల వారిగా వార్షిక ప్రణాళికను తయారుచేసి ఫలితాలను పర్యవేక్షిస్తున్నారు.
- నోడల్ సహాయసంస్థలు నీటిసంఘాలను ఫెసిలిటేట్ చేయటం ద్వారా మార్చి 31, 2012 నాటికి రూ. 8.56 కోట్లు కార్పస్ నిధి క్రింద సమకూర్చటం జరిగింది.
- 2157 చెరువులకు రూ.678.15 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇవ్వటం జరిగింది.
- 2157 చెరువులలో నీటివినియోగదారుల సంఘం పనులు రూ.94.12 కోట్లతో ప్రారంభించటం జరిగింది.
- 2146 చెరువులలో టెండరు పనులు ప్రారంభమైనాయి.
- ప్రాజెక్టు అన్ని ప్రధానాంశాలలో రూ.400.28 కోట్లు మార్చి 31, 2012 నాటికి ఖర్చుపెట్టడం జరిగింది.
- చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళిక ప్రకారం 863 చెరువులలో భౌతికపనులు పూర్తిచేయటం జరిగింది మరియు 403 చెరువులను భవిష్యత్ పర్యవేక్షణ మరియు నిర్వహణ కొరకు నీటివినియోగదారుల సంఘాలకు అప్పగించటం జరిగింది.
- 2011-12 సంవత్సర బడ్జెట్ రూ.310.24 కోట్లకుగాను రూ.151.72 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది.
- 2012-13 సంవత్సరానికి **రూ.273.33 కోట్లు** ప్రణాళిక చేయటం జరిగింది.

## నీటి వినియోగదారుల స్వయం సమీక్ష విశ్లేషణ (డిసెంబర్ 2011 & మార్చి 2012) - రాష్ట్ర సరాసరి ప్రగతి

డిసెంబరు 2011 మరియు మార్చి 2012 (%) త్రైమాసికలలో ప్రధాన సూచికల ప్రగతి | సూచికల ప్రగతి 1764 నీటి వినియోగదారల సంఘాల విశ్లేషణ




డిసెంబరు 2011 మరియు మార్చి 2012 త్రైమాసికలలో రాష్ట్ర సరాసరి ప్రగతి(%)




Prepared by GMIS Manager, APCBTMP

# ప్రాజక్టు సారాంశము

## అమలైన భౌతిక పనుల వివరాలు (మే 2012)

| నెం. | జిల్లా | ప్రాజెక్టు చెరువులు | ఆయకట్టు (హెక్టార్లలో) | పరిపాలన పరమైన అను మతులు | ప్రారంభమైన పనులు | |
|---|---|---|---|---|---|---|
| | | | | | సాగునీటి సంఘం | టెండరు |
| 1. | ఆదిలాబాద్ | 56 | 6400 | 56 | 56 | 56 |
| 2 | అనంతపూర్ | 142 | 17376 | 142 | 142 | 140 |
| 3. | చిత్తూర్ | 165 | 16837 | 165 | 165 | 163 |
| 4 | పశ్చిమగోదావరి | 17 | 9761 | 17 | 63 | 63 |
| 5 | కడప | 63 | 1226 | 63 | 17 | 17 |
| 6 | కరీంనగర్ | 67 | 7375 | 67 | 67 | 67 |
| 7 | ఖమ్మం | 114 | 18531 | 114 | 114 | 114 |
| 8 | కృష్ణా | 95 | 12300 | 95 | 95 | 95 |
| 9 | కర్నూలు | 44 | 5968 | 44 | 44 | 44 |
| 10 | మహబూబ్‌నగర్ | 271 | 25952 | 271 | 271 | 271 |
| 11 | మెదక్ | 232 | 22639 | 232 | 232 | 231 |
| 12 | నల్గొండ | 136 | 13389 | 136 | 136 | 135 |
| 13 | నెల్లూరు | 127 | 23421 | 127 | 127 | 127 |
| 14 | నిజామాబాద్ | 137 | 14576 | 137 | 137 | 137 |
| 15 | ప్రకాశం | 38 | 6187 | 38 | 38 | 38 |
| 16 | రంగారెడ్డి | 40 | 6265 | 40 | 40 | 40 |
| 17 | శ్రీకాకుళం | 82 | 6762 | 82 | 82 | 81 |
| 18 | విశాఖపట్నం | 90 | 11491 | 90 | 90 | 90 |
| 19 | విజయనగరం | 99 | 8402 | 99 | 99 | 95 |
| 20 | వరంగల్ | 129 | 17708 | 129 | 129 | 129 |
| 21 | తూర్పు గోదావరి | 13 | 2380 | 13 | 13 | 13 |
| | **మొత్తం** | **2,157** | **2,54,946** | **2,157** | **2,157** | **2,146** |



నీటి ఉత్పాదకత మరియు నీటి వినియోగ సామర్థ్యంపై అంచనావేస్తున్న ప్రాజెక్టు సిబ్బంది మరియు రైతులు

## అంశాల ప్రగతి నివేదిక (మే 2012)

| అంశాలు | యూనిట్ | సంఖ్య |
|---|---|---|
| **సంస్థాగత అభివృద్ధి** | | |
| ప్రాజెక్టులో పనిచేసిన సహాయక సంస్థలు | నం | 273 |
| సహాయ సంస్థలకు కేటాయించిన చెరువులు | నం | 2157 |
| నియమించిన నోడల్ సహాయ సంస్థలు | నం | 58 |
| తయారు చేయబడిన చెరువు అభివృద్ధి మరియు యాజమాన్య ప్రణాళికలు | నం | 2157 |
| శిక్షణ పొందిన పారా వర్కర్లు | నం | 6468 |
| కార్పస్ ఫండ్ (నీ.వి.సం. ప&ని ఖాతా) 90% నీటి పన్ను వసూలు తో కూడుకొని | రూ/లక్షల్లో | 855.98 |
| పనుల కోసం నీ.వి.సం. చేసిన శ్రమదానం | రూ/లక్షల్లో | 356.71 |
| తయారుచేయబడిన ట్రైబల్ అభివృద్ధి ప్రణాళికలు | సా.ని.వి.సం. | 51 |
| తయారు చేయబడిన జండర్ ప్రణాళికలు | నం | 176 |
| నీటి వినియోగదారులు సంఘాలకు అప్పగించిన చెరువులు | నం | 403 |
| **చిన్ననీటి పారుదల చెరువుల అభివృద్ధి** | | |
| పరిపాలనాపరమైన మంజూరీలు | చెరువులు | 2157 |
| సాంకేతిక మంజూరీలు | చెరువులు | 2157 |
| నీటి వినియోగదారుల సంఘం చేపట్టిన పనులు | చెరువులు | 2157 |
| ప్రారంభింపబడిన టెండరు పనులు | చెరువులు | 2146 |
| 100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 863 |
| 75-100 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 202 |
| 50-74 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 163 |
| 25-49 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 115 |
| 01-24 శాతం పనులు పూర్తి అయిన చెరువులు | చెరువులు | 814 |
| **భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం (PGM)** | | |
| ఎంపిక చేయబడిన చెరువులు | నం | 314 |
| ఏర్పాటు చేయబడిన పిజియమ్ గ్రూపులు | నం | 2276 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | మగ | 18478 |
| పిజియమ్ గ్రూపుల్లో సభ్యులు | ఆడ | 17148 |
| మాడ్యుల్-1: భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య అవశ్యకత మరియు అంచనా | నం | 314 |
| మాడ్యుల్-2: భాగస్వామ్య నీటి పర్యవేక్షణ పరికరాల వాడకం | నం | 305 |
| మాడ్యుల్-3: పంటనీరు ప్రణాళిక | నం | 239 |
| సమాచారం సేకరిస్తున్న పిహెచ్ఎమ్ వాలంటీర్లు | నం | 1525 |
| నిర్వహించిన పంట-నీరు ప్రణాళిక వర్కుషాపులు | చెరువులు | 189 |
| **వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల సహాయక సేవా కార్యక్రమాలు** | | |
| ప్రదర్శనా క్షేత్రాలు ఏర్పాటు | నం | 3974 |
| ఏర్పాటు చేసిన వర్మికంపోస్టు గుంతలు | నం | 2422 |
| నిర్వహించిన కిసాన్ మేళాలు | నం | 1880 |
| చేపపిల్లలు వదిలిన చెరువులు | నం | 576 |
| ఏర్పాటు చేయబడిన మార్కెటింగ్ గ్రూపులు | నం | 254 |

# సమాజ ఆధారిత సంస్థల బలోపేతం

**బహుళ ప్రయోజనాల సాగునీటి వినియోగదారుల సంఘం, చాంద్రాయనపల్లి, నిజామాబాద్ జిల్లా**

**నీటి వినియోగదారుల సంఘ కార్పస్ కొరకు ఎకరానికి ఒక వరి ధాన్యం సంచి చొప్పున రైతుల సహాయం**

నారాయణగౌడ్ అను నేను చాంద్రాయనపల్లి గ్రామంలోని ఊర చెరువు నీటి వినియోగదారుల సంఘము చైర్మన్‌గా ఉన్నాను. ఈ గ్రామం నిజామాబాద్ నుండి హైదరాబాద్ వెళ్ళే యన్.హెచ్.7 రోడ్డుకి 30 కి.మీ. దూరంలో ఉన్నది. గ్రామంలో మొత్తం జనాభా 2350 మంది ఉండగా వారిలో ఎక్కువ శాతం సన్న చిన్నకారు రైతులు ఉన్నారు. ఊరచెరువు క్రింద 134 మంది ఆయకట్టు రైతులు 110 ఎకరాలు కలిగిఉన్నారు. (యస్,సి-8, బి.సి.-104, ఒసి-22 & 8 మహిళలు).



సా.నీ.సం. కార్పస్ అభివృద్ధి పై సమావేశం ఏర్పాటు చేసుకున్న రైతులు

2008 సం॥లో ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం క్రింద ఊరిచెరువు ఎంపిక కాబడింది. చాంద్రాయనపల్లి నీటి వినియోగదారుల సంఘం ప్రతిస్థాయిలో పనులను పర్యవేక్షించడానికి 6గురు సభ్యులు, 4 సబ్‌కమిటీలు ఉన్నాయి.

మాకు కార్పస్‌ఫండ్‌ని అభివృద్ధిపరచడం అనేది ప్రధాన అంశంగా వుంది. వివిధ వనరుల ద్వారా కార్పస్‌ఫండ్ అభివృద్ధి పరచడం గురించి మేము చర్చించడం జరిగింది.

2011 సంవత్సరం, అక్టోబర్‌లో ISO-9001:2008 లో సర్టిపై చేయబడిన గాడ్స్ స్వచ్ఛందసంస్థను నోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌గా నియమించడం జరిగింది. మేము కార్పస్‌ఫండ్ అభివృద్ధిమీద చాలా అవగాహన కార్యక్రమములను నిర్వహించాము మరియు మాట్లాడుకున్నాము. చివరిగా పాతసంప్రదాయం అయిన వస్తువుల రూపంలో సహాయం చెయ్యాలని నిర్ణయించాము.

నీటివినియోగదారుల సంఘం సభ్యులు ఒక్కొక్క రైతు ఒక ఎకరానికి ఒక సీజన్‌కి ఒక వరి ధాన్యం సంచిని కార్పస్ నిధికొరకు చందాగ ఇవ్వడానికి అంగీకరించడం జరిగింది. తదనుగుణంగా చాంద్రాయనపల్లి సాగు నీటి వినియోగదారుల సంఘం బహుళ ప్రయోజనాలు కల్పించాలని నిర్ణయించినది. సమీకరించిన కార్పస్‌తో ఈ క్రింది అవసరాలకు ఉపయోగించాలని నీటి వినియోగదారుల సంఘం తీర్మానించడం జరిగింది. అవి,



వస్తు రూపంలో కార్పస్ వసూల ప్రారంభోత్సవ కార్యక్రమం

1. ఊర చెరువుకు చిన్న మరమత్తులు చేయుటకు.
2. చిన్న సన్నకారు రైతులకు తక్కువ వడ్డీతో అప్పులు ఇవ్వడం.
3. పశువుల మేతకు, పాడి పరిశ్రమకి, చేపల పెంపకానికి, మేకలు మరియు కోళ్ళను పెంచడానికి, వ్యవసాయ మరియు వ్యవసాయేతర కార్యక్రమాలకు అప్పులు ఇవ్వటం.
4. గ్రామస్థాయిలో రైతులకు విద్యకు, ఆరోగ్యానికి, పెళ్ళిళ్ళకు మరియు ఇతర కుటుంబ అవసరాలకు వ్యక్తిగత ఋణాలు ఇవ్వడం.
5. వ్యవసాయ వనరుల కేంద్రం వలె రైతుల క్షేత్రాలలో క్రొత్తరకం వ్యవసాయ పద్ధతులు ప్రవేశపెట్టడం.



రైతుల నుంచి వరి సంచులను సేకరిస్తున్న నీటి వినియోగదారుల సంఘం

**"సాగునీటి సంఘాల సుస్థిరత కోసం మొదటిసారిగా 30 మంది రైతులు 36 వరి ధాన్యం సంచులు (ఒక్కొక్క సంచి 70 కి.గ్రా., రూ.700/-) ఇవ్వడంతో 30 మంది రైతులు రూ.25,500 సహాయం చేయడం జరిగింది."**

శ్రీ నారాగౌడ్ ముగింపు వివరణ ఇస్తూ *"ఈ పద్ధతి నీటి వినియోగదారుల సంఘం పాటిస్తూ అందరికీ ఎక్కువ ప్రయోజనాలు కల్పించవచ్చిని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది."*

**తొమ్మిదవ ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అమలు సహాయ మిషన్**
**జూన్ 2012 మొదటి వారంలో ఎపిసిబిటిఎమ్ ప్రాజెక్టును సందర్శించబోవుచున్నది.**

## నీటి పన్ను అంచనా, నిర్ధారణ మరియు వసూళ్ళపై శిక్షణా కార్యక్రమం

**ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే "చెరువు ఆధారిత ఉత్పత్తిదారులు చెరువు వ్యవస్థను పటిష్ట పరుచుకోవడం."**

ఒకసారి చెరువు పునఃనిర్మాణం కోసం పనులు పూర్తిచేసిన తరువాత, ఆ చెరువు నీటి వినియోగదారుల సంఘాలకు చెరువు పర్యవేక్షణ మరియు నిర్వహణకొరకు అధికారాన్ని బదలాయించటం జరుగుతుంది. ఇందులో భాగంగా రెవెన్యూశాఖ వారిచే వసూలైన పన్నులోనుంచి 90% తిరిగి నీటిసంఘాలకు విడుదల చేయటం జరుగుతుంది.

'వాలంతరి'లో 15 రోజులపాటు 205 ఇంజనీర్లు మరియు నోడల్ సహాయసంస్థల సిబ్బంది రిసోర్స్ పర్సన్స్‌గా 5 శిక్షకుల శిక్షణా కార్యక్రమాలపై శిక్షణ తీసుకోవటం జరిగింది. నీటి వినియోగదారుల సంఘం మరియు ఉపకమిటీ సభ్యులకు ఉపయోగార్థం, అర్థమయ్యేలా **"నీటిపన్ను అంచనా, నిర్ధారణ మరియు వసూళ్ళ"**పై కరదీపికను తయారుచేయటం జరిగింది.

ఇప్పటివరకు 19 జిల్లాల్లో 1275 నీటి వినియోగదారుల సంఘాలు 426 బ్యాచిలలో మొత్తం 12975 పురుషులు మరియు 415 మహిళలు మేనేజ్‌మెంట్ కమిటి ఆర్థిక ఉపకమిటీ సభ్యులు మరియు ప్యారావర్కర్లు శిక్షణ పొందటం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి 95% వరకు హాజరుకావడం జరిగింది. ఇంతకుముందు జరిగిన నోడల్ సహాయసంస్థల సమీక్ష సమావేశంలో గుర్తించినది ఏమిటంటే ఈ శిక్షణా కార్యక్రమాలద్వారా అవగాహన పెరిగి నీటిపన్ను వసూళ్ళ కార్యక్రమం వేగవంతం కావటం జరిగింది.



నీటిపన్ను అంచనా మరియు వసూళ్ళపై శిక్షణా కార్యక్రమం

## చెరువు వ్యవస్థ అభివృద్ధి

### పెద్దచెరువు, శాస్త్రులపల్లి పునరుద్ధరణతో 95% శాతానికి తగ్గిన గాప్ ఆయకట్టు



చెరువుకట్ట పునఃనిర్మాణానికి ముందు

కరీంనగర్ జిల్లా, మంచిని మండలంలోని శాస్త్రులపల్లి గ్రామంలో పెద్దచెరువు క్రింద 335 ఎకరాలు ఆయకట్టు ఉన్నది. 2007 సం॥ ముందువరకు ఎలాంటి మరమత్తులుగాని, లేదా పనులుగాని చేపట్ట లేదు. ఈ చెరువు ఎపిసిబిటియం ప్రాజెక్టు క్రింద ఎన్నిక కాకముందు చెరువుకు పెద్ద మరమత్తులయిన చెరువు కట్ట, రెండు తూములు మరియు ఫీడర్‌చానల్ బాగుచేయవలసి ఉంది. టిింప్‌లో 34 లక్షల రూపాయిల చెరువు పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. గాప్ ఆయకట్టు 88 ఎకరాల నుండి 5 ఎకరాలకు తగ్గినది.

చెరువుకట్టమీద మరియు కట్ట వాలుమీద చెట్లు బాగా పెరిగినాయి. చెరువుకట్ట యొక్క ఎత్తుగాని, వాలుగాని, పైభాగంగాని నిర్ణీత పరిమణంలో లేవు. కట్ట యొక్క ఎత్తు కొతల వివరాలు : వెడల్పు – 3.00 మీ, ఎత్తు – 6.5 మీ, కట్ట వాలు – 2:1. కాని కట్టయొక్క వెడల్పు 2 మీ కన్నా తక్కువ ఉన్నది. ఎత్తు 5 మీ కన్న తక్కువ మరియు వాలు 1.5:1 లుగా ఉన్నవి. చాలా ప్రాంతాలలో కట్ట వెడల్పు 1.0 మీ నుండి 1.2 మీ మాత్రమే ఉన్నది. ఈ ప్రాజెక్టులో చెరువు కట్టను ఉండవలసిన పరిమాణంలోకి పెంచడం జరిగింది.

**తూము వద్ద సి.హెచ్ 11.50** సిల్ స్థాయి +24.84 పూర్తిగా చెడిపోయినది. సాగునీటి కాలువ సక్రమంగా లేకపోవడం మరియు సరయిన పద్ధతిలో లేకపోవడం వలన చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. లక్షా యాభైవేలు ఖర్చుతో క్రొత్త షట్టరు పెట్టి తూము బాగుచేయడం జరిగింది. 14 లక్షల రూపాయలతో గైడ్‌వాల్స్ కట్టడం జరిగింది. ఇప్పుడు చివరి ఆయకట్టుకు నీరు అందుతుంది.

**తూము సి.హెచ్ 31.45 వద్ద :** సిల్‌స్థాయి +23.62 పూర్తిగా పాడయినది. పడిపోవడానికి సిద్ధంగా ఉంది. తూమువద్ద గుండి ఏర్పడడం కూడా జరిగింది. లీకేజి కారణంగా నీరు ప్రక్కన ఉన్న లోయలోకి పోతున్నది. కాంక్రీటుతో తూము పైభాగం మరియు పెయిల్ గోడ పునఃనిర్మించడం జరిగింది. బుంగ భాగం కూడా బాగుచేయబడింది. గైడ్‌వాల్ మరియు అన్వడక్టు మసనరూ వద్ద లీకు లేకుండా కట్టడం జరిగింది. కాని నీరు చివరి ఆయకట్టుకు అందడం లేదు. గైడ్‌వాల్, తూమును బాగుచేయడం, మంతిని నుండి గారెపల్లి రోడ్డు వరకు ఫీడర్ చానల్ కట్టడం ద్వారా నీరు చివరి ఆయకట్టుకు అందుతుంది.



చెరువుకట్ట మరియు తూము పునఃనిర్మాణం తర్వాత

# భాగస్వామ్య భూగర్భజల యాజమాన్యం (పి.జి.యం)

## రైతుల ప్రయత్నం (చొరవ)

నాపేరు బలరాం, మాది మహబూబ్‌నగర్ జిల్లాలోని నార్వ మండలంలో గల కనుమనూరు గ్రామం. 2008 సం॥లో ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం క్రింద మాగ్రామంలోని మావిడకుంట చెరువు ఎంపిక కాబడింది. చెరువు ప్రభావిత ప్రాంతంలో 78 బోరు బావులు ఉన్నవి. మా చెరువు భాగస్వామ్య భూగర్భ జల యాజమాన్యం కార్యక్రమం చేపట్టడానికి కూడా ఎంపిక కాబడినది. భూగర్భజల వినియోగదారులను పది భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య గ్రూపులుగా ఏర్పాటుచేయగా వారిలో 78 మంది పురుషులు మరియు 78 స్త్రీలు ఉన్నారు. 156 మంది భూగర్భజల వినియోగ దారులకు భూగర్భజల సక్రమ వినియోగంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య పర్యవేక్షణకు 5 గురు భూగర్భజల వినియోగదారులను ఎంపిక చేయడం జరిగింది. వారికి భూగర్భజల మట్టాలు, వాటి పరిమాణం మరియు కొలతల పద్ధతులపైన శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఆయకట్టు బయట చోరుబావి కలిగి 2.5 ఎకరాల భూమి ఉన్నది. ఆయకట్టు బయట ఉన్న 2.5 ఎకరాలలో చాలాకాలంగా వరిపంటను పండిస్తు న్నాను. కాని బోరుబావిలో నీరు తక్కువగా ఉండటం వలన పంట చివరిదశలో నీరు అందక క్రమంగా నష్టపోతున్నాను.

శ్రీ బి. రాముడు గారి బోరు బావి భూగర్భ జల యాజమాన్య పర్యవేక్షణ పరిశీలన బోరు బావులలో ఒకటిగా ఉన్నది. ఇతను క్రమం తప్పకుండా నెలకు రెండుసార్లు నీటిమట్టాల పరిమాణాలను కొలవడం జరుగుతున్నది. భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య పర్యవేక్షణ చేయు 5గురు రైతు వాలంటీర్ల నీటిమట్టాల కొలతల ఆధారంగా 2011 సం॥లో డిసెంబర్ నెలలో పంటనీరు ప్రణాళిక నిర్వహించగా 65 మంది భూగర్భ జల వినయోగదారులు హాజరవటం జరిగింది.

క్లిష్ట పరిస్థితులలో భూగర్భజలాల కొరత వలన పంటలు నష్టపోకుండా పంటల విస్తీర్ణంలోను, పంటల మార్పు విధానంలో అవగాహన కల్పించడంలో పంటనీరు ప్రణాళిక వర్క్‌షాప్ దోహదపడింది.

శ్రీ బి. రాముడు బోరుబావి పరిధిలోని పిజియమ్ గ్రూపు సభ్యుడుగా భాగస్వామ్య భూగర్భ జల పర్యవేక్షణ విధానాన్ని పరిశీలించాను. నేను కూడా నా బోరుబావిలో నీటి స్థితిగతులను నీటిమట్టం మరియు పరిమాణం కొలతల ద్వారా తెలుసుకోవా లనుకున్నాను.

మా ట్రెనింగ్ రిసోర్స్ పర్సన్ సలహామేరకు 998 రూపాయలతో అవసరమయిన పైపులను మరియు జాయింట్లను కొనడం జరిగింది. వాటిని నా బోరుబావి దగ్గర అమర్చాను మరియు 2012 ఏప్రిల్ 15 నుండి నీటిమట్టాలను మరియు పరమాణాన్ని కొలిచి రికార్డు చేయడం ప్రారంభించాను.

**ఇప్పుడు, నా బోరుబావిలో నీటిమట్టాల హెచ్చుతగ్గులను మరియు తదనుగుణంగా ఏర్పడే పరిణామాలనను అర్థం చేసుకుంటున్నాను. నేను వరిపంట కన్నా తక్కువ నీరు అవసరమయిన కూరగాయల సాగుదిశగా మారడం జరిగింది.**

నన్ను అనుసరించి పిజియమ్ గ్రూపు సభ్యుడయిన శ్రీ బాలస్వామి అతని బోరుబావిలో కూడా నీటిమట్టాలను కొలుచుటకు అవసరమయిన పరికరాలను ఏర్పాటుచేసుకున్నాడు.



పి.హెచ్.యం. పరికరాలను ఏర్పాటుచేసుకున్న శ్రీ బలరాం

# వ్యవసాయ ఆధారిత జీవనోపాదుల సహాయక సేవాకార్యక్రమాలు

## మిరప సాగులో మెరుగైన పద్ధతులు అమలు ద్వారా నాలుగు వంతులు మెరుగైన లాభాలు

"నాపేరు రెడ్డప్ప, మాది చిత్తూరుజిల్లాలోని కట్టక్రింద పాలెం గ్రామం. ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం క్రింద చెరువు పునరుద్ధరణ కొరకు పుంగమ్మ చెరువు ఎంపిక కాబడింది."

ఈ చెరువు ఆయకట్ట క్రింద నాకు 2.5 ఎకరాలు ఉన్నవి. ప్రాజెక్టు కార్యక్రమ్మాలో చురుకుగా పాల్గొన్నాను. అప్పుడు ప్రాజెక్టుక్రింద ఉద్యానవనశాఖ సాంకేతిక సహకారంతో నాకున్న భూమిలో ఎకరం మిరపపంట వేసి నూతన పద్ధతులు అవలంభించి సాగుచేయడం కోసం ప్రదర్శనా క్షేత్రంగా ఎంపిక అయినది.

ప్రాజెక్టు నుండి అరుదుగా లభ్యమయ్యే వర్మికంపోస్టు మరియు వేపపిండి ఎరువులను పొందాను. "చెప్పిన అన్ని వ్యవసాయ పద్ధతులను అనుసరించాను. మొక్కకు మొక్కకు మధ్య సరిపడు దూరం వదలడం, సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం, సరిహద్దు పంటగా జొన్న పంట, క్రిమికీటకాలను అరికట్టడానికి బంతిపూలను ఎర పంటగా పెంచటం జరిగింది."



రెడ్డప్ప పొలంలో బొర్డరు పంట మొక్కజొన్న మరియు
బంతిపూలు మిరపసాగు ప్రదర్శన క్షేత్రం

దానితోపాటు మెరుగైన పద్ధతులలో తేడాలను గమనించుటకు నోడల్ సహాయ సంస్థను ఎటువంటి పద్ధతులను అవలంభించని కంట్రోల్‌ప్లాట్‌ని ఎంపిక చేయడం ద్వారా వివిధ స్థాయిలలో పంట పెరుగుదలలో వచ్చే మార్పులను రికార్డు చేయడం జరిగింది.

రెడ్డప్ప అర ఎకరం ప్రదర్శనా క్షేత్రంలో మిరప దిగుబడి 1.05 టన్నులు కాగా కంట్రోల్ ప్లాట్‌లో 0.88 టన్నులు మాత్రమే వచ్చింది. (16 శాతం తక్కువ).

"నా వ్యవసాయ సాగు ఖర్చు రూ. 60,120/- అదే విధంగా కంట్రోల్‌ప్లాట్ రైతు సాగు ఖర్చు రూ. 7,720/-. నా పొలంలో వచ్చిన పంటను రూ.10,500/- లకు అమ్మటం జరిగింది. అదేవిదంగా కంట్రోల్‌ప్లాట్ రైతు తన దిగుబడిని కేవలం రూ. 8,750/-లకు అమ్మటం జరిగింది."

"ఆవిధంగా నా అర ఎకరం ప్రదర్శనా క్షేత్రం నుండి నికరలాభం రూ.4,380/- పొందాను. కాని కంట్రోల్ ప్లాట్ రైతు రూ.1,030/- మాత్రమే పొందడం జరిగింది."

"నా లాభం నాలుగురెట్లు ఎక్కువ" అని రెడ్డప్ప గర్వంగా చెబుతు న్నాడు.

## చేపల ఆదాయం పెరగటం వలన - నీటి వినియోగదారుల సంఘం కార్పస్ పెరిగింది

### పింజరుమడుగు, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లా విజయగాధ

పెద్దచెరువు, పింజరుమడుగు గ్రామం, కామేపల్లి మండలం, ఖమ్మం జిల్లాను ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం క్రింద 2008వ సంవత్సరంలో గుర్తించటం జరిగింది. ఈ చెరువు 134 ఎకరాలలో 119 మంది ఆయకట్టుదారులతో మరియు 36 మత్స్యకారుల కుటుంబాలు అను రెండురకాల లబ్ధిదారులు చెరువుపై ఆధారపడి వున్నారు. ఈ చెరువు చేపల పెంపకానికి 50 ఎకరాల సామర్థ్య నీటి విస్తీర్ణం(20 హెక్టార్లు) కలిగి వున్నది.



వల ద్వార చేపలను పట్టడం

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం రాకముందు, ఆయకట్టుదారులకు మరియు మత్స్యకారులకు మధ్య చాలా తక్కువ అవినాభావ సత్సంబంధాలు వుండేవి అని శ్రీ ఎన్. సత్యనారాయణ, ఛైర్మన్, నీటి వినియోగదారుల సంఘం మరియు శ్రీ కె. రామచంద్రయ్య, ఛైర్మన్, మత్స్యకారుల సహకార సంఘం వారు ఒప్పుకోవడం జరిగింది.

'కార్డ్స్' నోడల్ సహాయసంస్థ ఫెసిలిటేట్ చేయడం ద్వారా మత్స్యసహకార సంఘం తరపున ఇద్దరు సభ్యులను నీటిసంఘంనకు కో-ఆప్టెడ్ సభ్యులుగా చేర్చడం జరిగింది. మరియు వారిని ప్రతి సమావేశానికి హాజరయ్యేవిధంగా చూడటం జరిగింది.

2010-11వ సంవత్సరంలో ప్రాజెక్టు సహకారంతో కావలసిన చేపపిల్లలలో 50% మరియు రెండో సంవత్సరం 2011-12 లో 25% చేపపిల్లలను ప్రాజెక్టు గ్రాంటు కింద మత్స్యసహకార సంఘానికి అందించడం జరిగింది.

అదేవిధంగా గుర్తించిన *"మత్స్యకారులను క్షేత్ర పర్యటన కోసం ఆకివీడు, భీమవరం పశ్చిమగోదావరి జిల్లా మరియు కైకలూరు, క్రిష్ణాజిల్లాలో చేపపిల్లల ఫారమ్ మరియు చేపల పెంపక చెరువుకు తీసుకెళ్ళడం జరిగింది. ఇందులో భాగంగా ఫిల్మ్ మరియు కళాజాతలు మరియు వివిధ అంశాలైన ఉత్పత్తి మరియు మార్కెటింగ్ మీద శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటుచేయడం జరిగిందని"* మత్స్యకారుల సహకార సంఘం ఛైర్మన్ చెప్పడం జరిగింది.

**చేపల దిగుబడి 6680 కేజీల నుండి (2,67,000 రూ॥ విలువ) 12240 కేజీలకు (4,89,000 రూ॥ విలువ) పెరగడం జరిగింది. మా ఆదాయం రెండింతలు అయిందని కె. రామచంద్రయ్య మత్స్యకారుల సహకార సంఘం ఛైర్మన్ తెలియజేసినారు.**

మత్స్యసహకార సంఘం ప్రభుత్వానికి రూ. 4000/- కౌలుగా చెల్లించటం జరిగింది. కార్డ్స్ నోడల్ సహాయసంస్థ ప్రోద్భలంతో రోజువారి పరిచయాలు మరియు ఒకరికి ఒకరి సహకారంతో **మత్స్యసహకార సంఘం స్వచ్ఛందంగా తమ లాభాలతో రూ.5,000/- లు నీటి వినియోగదారుల సంఘంకు కార్పస్ (భవిష్యనిధి)గా చెల్లించటం జరిగింది.**

*"మేము ఇప్పుడు అర్థం చేసుకొన్నదేమంటే చెరువు సామర్థ్యం పెంచుకోవటానికి పర్యవేక్షకశాఖ నిర్వహణ చాలా అవసరమని దీనిద్వారా మాకు సుస్థిర జీవనోపాధి అవకాశాలు వుంటాయని తెలుసుకొన్నామని"* కె. రామచంద్రయ్య, ఛైర్మన్, మత్స్యసహకార సంఘం చెప్పారు.

"మేము నీటి విడుదల ప్రణాళికను ఆమోదించటం జరిగింది. ఇది మత్స్యకార సంఘ చేపల పెంపకాన్ని వేసవికాలంలో కూడా పెంచుకొనేటట్లు వీలుగా ఆమోదయోగ్య మైన నీటి విడుదల ప్రణాళికను మేమందరం ఆమోదించటం జరిగింది. ఇది నీటి వినియోగదారుల సంఘం మరియు మత్స్యకారసంఘ విజయగాథగా చెప్పవచ్చుని" ఎన్. సత్యనారాయణ, నీటిసంఘ ఛైర్మన్ చెప్పటం జరిగింది.

## వ్యవసాయ పనిముట్లను కొనుగోలు చేసిన గిరిజన కమిటి

ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం క్రింద 8 జిల్లాల్లో 10-50% ట్రైబల్ ఆయకట్టుదారులు ఉన్న 77 నీటి సంఘా లకు ప్రత్యేక సహకారం అందించటానికి గుర్తించడం జరిగింది. ఇందులో 46 గిరిజన అభివృద్ధి ప్రణాళికలను 23 లక్షల అంచనా విలువలతో లబ్ధిదారులకు అందించటం జరిగింది.

గిరిజన అభివృద్ధి ప్రణాళికలో భాగంగా, వివిధరకాల వ్యవసాయ పని ముట్లను గిరిజన అభివృద్ధి కమిటితో కొనుగోలు చేయించటం జరిగింది. అవి :

| | | |
|---|---|---|
| ఆదిలాబాద్ జిల్లా | : | 6 రోటరీ టిల్లర్లు |
| క్రిష్ణ జిల్లా | : | 2 పోర్టబుల్ డీజిల్ పంప్‌సెట్టు |
| ఖమ్మం జిల్లా | : | 2 పిండిగిర్నిలు, 24 పరదాలు & 22 పోర్టబుల్ డీజిల్ పంప్‌సెట్లు |
| మెదక్ జిల్లా | : | 1 పిండిగిర్ని, 1 మొక్కజొన్న వలుచు యంత్రం |
| నిజామాబాద్ జిల్లా | : | 4 బ్రష్ కట్టర్లు |
| వరంగల్ జిల్లా | : | 1 పిండిగిర్ని మొదలగున్నవి |

ఆదిలాబాద్ డిపియు, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖల సహ కారంతో అదనంగా రూ.2.6 లక్షలను సమీకరించి 6 రోటరీ టిల్లర్లను కొనుగోలు చేయటం జరిగింది. కమిటీలు అన్ని వారి పొదుపులను ఈ వ్యవసాయ పరికరాల పర్యవేక్షణ & నిర్వహణకు ఉపయోగించు కోవటానికి ఉత్సాహంగా వున్నారు.



సిరికొండ, నిజామాబాద్ జిల్లాలో ట్రైబల్ కమిటీలకు బ్రష్ కట్టర్లను
**21 ఏప్రిల్ 2012 న అందిస్తున్న శ్రీ పి. సుదర్శన్‌రెడ్డి,**
గౌరవనీయ భారీ నీటిపారుదల శాఖామాత్యులు

## ప్రత్యక్ష అధ్యయనం - ఎపిసిబిటియంపి - ఉన్నత అధికారుల సందర్శన

కొన్ని నెలల క్రితం, బహుళజాతి సంస్థల నుండి ఉన్నత అధికారులు కేంద్రప్రభుత్వం నుండి మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి కొంత మంది ఉన్నత అధికారులు ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకంను సందర్శించడం జరిగినది. సందర్శించిన వారిలో శ్రీ రాజేంద్రసింగ్, రామన్ మెగసెస్ అవార్డు గ్రహీత రాజస్థాన్ రాష్ట్రం నుండి తరున్ భరత్‌సింగ్ (టిబియస్) అల్వర్ ప్రముఖులు ఉన్నారు. ఈ పరిశీలనలో భాగంగా భాగ్యస్వామ్య భూగర్భజల యాజమాన్య విభాగంలో పరిమితంగా నీటి వియోగం, నీటి యాజమాన్యంలో కమ్యూనిటి చొరవ, భాగస్వామ్య భూగర్భజల యాజమాన్య పద్ధతులు మరియు ఇతర పథకాలలో మరియు రాష్ట్రాలలో ఈ పథతులు అనుసరించటం మొదలగు అంశాలపై దృష్టిపెట్టడం జరిగినది.

నల్లగొండ జిల్లాలోని కల్మెర గ్రామం మరియు మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మండలంలోని గుంపనపల్లి గ్రామం, అమ్రాబాద్ మండలంలోని మాధవాయన పల్లి గ్రామం, నారాయణ పేట మండలంలోని కోల్లంపల్లి గ్రామం, నార్వమండలంలోని కన్మనూరు గ్రామాలను సందర్శకులు సందర్శించి ప్రాథమిక లబ్ధదారులలో సంభాషిం చడం జరిగినది.

సందర్శకులందరూ కమ్యూనిటి భాగస్వామ్యాన్ని మరియు వారు సంభాషించే పద్ధతులను చూచి కొనియాడారు. సందర్శకులు గమనించిన అంశం ఏమంటే రోజువారి కార్యక్రమాలలో ప్రభుత్వ ప్రణాళికలలో మరియు పథకాలలో స్వంచంద సంస్థల సహకారంతో కమ్యూనిటీ యాజమాన్య చొరవు ప్రదానంగా ఉండాలని భావించారు.



సందర్శకుల క్షేత్ర పరిశీలన

## కేరళలో ఉద్యానవన ఉత్పత్తుల మార్కెటింగ్‌పై స్టడీచేస్తున్న మెదక్ జిల్లా రైతులు

మెదక్ డిపియు ఆధ్వర్యంలో 20 మంది రైతులతో కూరగాయల మరియు పండ్ల అభివృద్ధి కౌన్సిల్, కొచ్చి, కేరళకు 21-26 ఏప్రిల్ 2012న క్షేత్ర ప్రదర్శన ఏర్పాటుచేయటం జరిగింది. వారు వి.యస్.పి.సి. మరియు మద్వనూరు మార్కెట్‌ను సందర్శించటం జరిగింది. దానితోపాటు చెలకర గ్రామపంచాయితి స్వయం సహకారసంఘ సభ్యులతో చర్చించి, విత్తన ప్రాసెస్ యూనిట్, అత్లురు, పాలక్కడ జిల్లాను సందర్శించటం జరిగింది.

ముగింపు కార్యక్రమంలో, రైతులు ఏమి నేర్చుకొన్నారో విపులంగా చర్చించటం జరిగింది. వి.యఫ్.పి.సి. ప్రధాన అంశాలు ఏమిటంటే:

- స్వయం సహాయం, భాగస్వామ్యం మరియు ఆత్మీయత అనేది వి.యఫ్.పి.సి.విధానం.
- సమీకృత కార్యక్రమాలకు రైతులలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేయటం.
- స్వయం సహాయక సంఘాల సమాఖ్య ఏర్పాటుచేయటం, మార్కెటింగ్ కోసం కార్యనిర్వహణ కమిటీని నియమించటం దీనిని సెక్షన్ 25 యొక్క కంపెనీస్ యాక్టు 1956 క్రింద నమోదు చేయడం.
- మధ్య దళారులను తొలగించటానికి మద్దతుధర కల్పించటం.
- ప్రదర్శనం ద్వారా కూరగాయ మరియు పండ్లతోటల పెంప కానికి సరైన పంట శాస్త్రీయ పద్ధతులను రైతులకు అందించటం.



కాకినాడు, కొచ్చిన్‌లో టెర్రస్ ఉద్యానవన ఏర్పాటు చేసిన వి.యఫ్.పి.సి.



మద్వనూరు మార్కెట్ విధానం వివరిస్తున్న అసిస్టెంట్ మేనేజరు

- స్వయం సహాయక సంఘ సభ్యుల ఋణాలు అందించటానికి వి.యఫ్.పి.సి. బ్యాంకర్స్‌తో మీటింగ్స్ ఏర్పాటుచేయడం.
- మార్కెటింగ్ కార్యనిర్వహణ కమిటీకి నిర్వహణకు కావలసిన పరికరాలు మరియు మౌళిక సదుపాయాలు కల్పించటం.
- వ్యవసాయ కార్యక్రమాలపై అనుభవం వున్న, సాంకేతిక అర్హత కలిగిన సిబ్బందితో వి.యఫ్.పి.సి. ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం
- రైతులకు ఉత్పత్తి మరియు ఇన్‌పుట్ మార్కెటింగ్ కోసం ఫెసిలిటేట్ చేయడం
- కేరళ, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల ఉత్పత్తుల మార్కెట్ ధరలను ఎస్ఎమ్ఎస్ ద్వారా రైతులకు తెలియజేయడం

*"వివిధ అంశాలైన కూరగాయల ఉత్పత్తి, మార్కెటింగ్ మరియు వినియోగంపై వివరించిన వి.యఫ్.పి.సి. నుంచి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టి శ్రీమతి అంజా, మేనేజరు (శిక్షణలు), శ్రీమతి సెఫ్ జోసఫ్, అసిస్టెంట్ డైరెక్టరు (విత్తనాలు) మరియు అసిస్టెంట్ మేనేజర్లు అందరికి కృతజ్ఞతలు."*

*"కొన్ని మార్పులతో ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకంలో కూడా మార్కెటింగ్ సమాఖ్యను ఏర్పాటుచేసుకోవాలనుకుంటున్నాము. నిజానికి ఈ సందర్శన చాలా ఆనందదాయకంగా మరియు ఎన్నో కొత్తవిషయాలు నేర్చుకోవటానికి దోహదపడింది. ఇది మరిచిపోని అనుభూతి"* అని శ్రీ నరసింహా రెడ్డి, ప్రోగ్రెసివ్ ఫార్మర్, నర్సాపూర్ గ్రామం, ములుగు మండలం గారు చెప్పి ఈ కార్యక్రమాన్ని ముగించటం జరిగింది.


రాష్ట్ర పథక సంచాలకులు

**ఆంధ్రప్రదేశ్ సమాజ ఆధారిత చెరువుల యాజమాన్య పథకం**

నీటి పారుదల మరియు అయకట్టు అభివృద్ధిశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

జలసౌధ, మూడవ అంతస్తు, ఎర్రమంజిల్, హైదరాబాద్ - 500 082

Website: www.apmitanks.in Email: pmu@apmitanks.in